


సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి : కలెక్టర్


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 01 మే , 2026 | పేజీలు : 05


# తాలు పేరుతో రైతన్నలకు తప్పని తిప్పలు

మిల్లర్లు,అధికారుల కుమ్మక్కుతో దోపిడీ

రైతులకు న్యాయం చేయలేకపోతున్నానని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఇన్‌చార్జి సైదులు

డీజిల్ కొరతతో కేంద్రాల వద్ద ఆగిన లోడింగ్, అన్‌లోడింగ్

**ప్రజాపక్షం/నల్లగొండ :** ఆరుగాలాలు కష్టపడి, అప్పులు చేసి,పెట్టుబడులు పెట్టి పండించిన పంటను అమ్ముకునే దశకు వచ్చిన రైతన్నలకు కొత్త కష్టాలు మొదలయ్యాయి. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తాం,గిట్టుబాటు ధర కల్పి స్తాం అని ప్రకటించినప్పటికీ,క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నాయి. జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రాశుల కల్లాల దగ్గరే రోజులు గడుపుతున్నారు. వర్షం,ఎండలను లెక్కచేయకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు పడిగాపులు కాస్తున్నారు.గత మూడు, నాల్గు రోజుల నుండి డీజిల్ కొరతతో లారీల లోడింగ్, అన్‌లోడింగ్ నిలిచిపోవడంతో కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు మిల్లర్లు తాలు పేరుతో ఒక్కో బస్తాకు 5 నుంచి 6 కిలోల వరకు తరుగు చేస్తుండటం రైతులకు పెద్ద సమస్యగా మారింది.ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈతరుగు మరింత భారంగా మారింది.మిల్లర్లు,అధికారుల కుమ్మక్కుతోనే రైతులు దోపిడీకి గురవుతున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో నియంత్రణ చేయాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.మిల్లర్ల అక్రమాలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని,ప్రభుత్వ ఆదేశాలు కాగితాలపైనే మిగిలిపోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దేవుడు కరుణించినా పూజారి కనికరించలేదు అన్న సామెతలప్రస్తుతం రైతుల పరిస్థితి నెలకోంది.పంట పండినా, దాన్ని సరైన ధరకు అమ్ముకునే పరిస్థితి లేకపోవడంతో రైతన్నలు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ వ్యవస్థలో ఉన్న ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉందో కనగల్ మండలం బచ్చనగూడెం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది.అక్కడ ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్న సైదులు రైతులకు న్యాయం చేయలేకపోతున్నామని,మిల్లర్ల వేధింపులు ఎక్కువవుతున్నాయని, పై అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తూ బుధవారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.ఈ ఘటన రైతుల సమస్యల తీవ్రతను మాత్రమే కాకుండా,వ్యవస్థలోని లోపాలను కూడా బహిర్గతం చేసింది.ప్రస్తుతం సైదులు చికిత్స పొందుతున్నారు.తాలు పేరుతో జరుగుతున్న తరుగును వెంటనే నిలిపివేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద పారదర్శకత పెం చాలని, రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, మిల్లర్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నా రు. రైతన్నల కష్టానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది.






## నిలకడగా కొప్పుల సైదులు ఆరోగ్యం

### ఆసుపత్రిలో పరామర్శించిన అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ:** పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కనగల్ మండలం బచ్చన్నగూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు కొప్పుల సైదులు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు గురువారం ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి నల్లగొండలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సైదులును పరామర్శించారు. వైద్యు ల ద్వారా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జి.యడవల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో బచ్చన్నగూడెంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేందర్రం ఏర్పాటు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దింపుకోవడం లేదని,ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ నిర్వాహకుడు సైదులు బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారని తెలిపారు. వెంటనే 108లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. సైదులు త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను ఆదేశించారని చెప్పా రు. కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,జిల్లా సహకార అధికారి,పౌరసరఫరాల అధికారులు, పిఎసిఎస్ సిబ్బంది ఆసుపత్రి వద్దే ఉండి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తున్నారని అదనపు కలెక్టర్ వివరించారు.






## డిండి ప్రాజెక్టు పూర్తితో దేవరకొండ ప్రాంతం సస్యశ్యామలం...

రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే విద్యనే ప్రధానం

యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ పాఠశాలకు శంకుస్థాపనలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా

## హుజూర్‌నగర్‌లో గంజాయి ముఠా అరెస్టు




## మేడేను విజయవంతం చేద్దాం





## బిఆర్ఎస్ హయాంలో ఎంపికైన లబ్ధిదారులకే డబుల్ ఇండ్లు కేటాయించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపికైన లబ్ధిదారులకే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గురువారం ఆర్డీవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపికైన అర్హులైన లబ్దిదారుల పేర్లను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో తొలగిస్తుందని ఆరోపించారు. రాజకీయాల కోసం పేదల జీవితాలతో ఆడుకోవద్దన్నారు. గతంలో ఎంపిక చేసిన వారందరికి యదావిధిగా డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇండ్లు కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎండి.ఇలియాస్‌ఖాన్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సందేశి అంజన్‌రాజు, దీపిక విజయ్, గుడిసె జానకమ్మ, దుర్గా ప్రసాద్, లావూడి అరుణ, అంజిబాబు, వజ్రం, శ్రీనివాస్, సునీత, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని నందిపాడు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మైసమ్మ కుంటతండాకు చెందిన మెగావత్ మంగ్తా అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రికి చేరుకోని మంగ్తా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి ఓదార్చారు. ఆయన వెంట ధనావత్ చిట్టిబాబునాయక్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాందాస్, జటావత్ వినోద్‌నాయక్, మాలవత్ రవీందర్‌నాయక్, శ్రీను పాల్గొన్నారు.

## వేగ నిరోధ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై ప్రమాదాల నివారణ కోసం వేగ నిరోధ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టణంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. హైద్రాబాద్‌లోని ఓఆర్ఆర్‌పై ఉన్న విధంగా నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై వేగ నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేసి వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను నివారించాలని కోరారు. రహదారులపై రోడ్డు దాటే ప్రదేశాల వద్ద స్పీడ్ బ్రేకర్లను కనిపించేలా ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాద సూచికలను స్పష్టంగా రహదారిపై ప్రయాణించే వారికి కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధానంగా నందిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్‌తోపాటు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు.

## మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదని, చట్ట రక్షణ కోసం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం అని సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య కోరారు. తుర్కపల్లి మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిన విబిజీ రామ్ జి చట్టాన్ని రద్దుచేసి, పాత పద్ధతిలోని ఉపాధిహామీ చట్ట రక్షణకు పాటుపడాలని కోరారు. ఉపాధి హామీలు ఐదు వారాల పని చేసిన రోజుకు ఎంత కూలి వస్తుందో తెలియని అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు ఉన్నారని, పురుషులకు సమానంగా మహిళలకు కూడా సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని చేసే పని ప్రదేశాలలో కార్మికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, పని దినాలు వందరోజుల నుంచి, 200 రోజులు పని దినాలు పెంచాలని కోరారు. అనంతరం గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కార్మికులు,కర్షకుల ఐక్యత చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లపు భగవంతు, కాశబోయిన పెద్దులు, కసర బోయిన పోచయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల సత్తా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాట్టారు. పాఠశాలకు చెందిన శ్యామకూరి తేజస్విని 575 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా 42 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి నూరుశాతం ఉత్తీర్ణతతో పట్టణంలో సంచలనం సృష్టించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ అభినందించి మాట్లాడారు. నిర్దిష్టమైన ప్రణాళిక, అనుభవం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో సకాలంలో సిలిబస్‌ను పూర్తి చేసి డిసెంబర్ నుంచే పిల్లకలు ఒక వైపు రివిజన్ చేయిస్తూ, మరోవైపు ప్రతిరోజు పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహిస్తూ తదుపరి మార్కులను విశ్లేషణ చేస్తూ పిల్లలను ప్రభుత్వ వార్షి పరీక్షలకు సన్నద్ధులను చెయ్యడం వల్ల ఇంత అద్భుతమైన ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెచ్ఎం ఎం.సుజయ్‌కుమార్, ఐఐటీ విభాగాధిపతి యరగాని ప్రసాద్, ప్రైమరీ ఇన్‌చార్జి రాధిక, రేపాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ సర్కార్

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఇది ప్రజా ప్రభుత్వం,రైతును రాజు చేసే ప్రభుత్వం అని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి,రైతుల గోస కనబడుట లేదా..?రైతుల కష్టాలు పట్టవా అని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రశ్నించారు.యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయక రైతులు ఇబ్బంది పడుతున్నారనే రైతుల ఆవేదనతో విషయం తెలుసుకొని ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వడ్లు కొనుగోలు విషయంలో ప్రభుత్వం చూపుతున్న జాప్యంపై గురువారం రైతులతో కలిసి గజ్వేల్,భువనగిరి ప్రధాన రహదారిపై రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బైఠాయించి రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వారం గడుస్తున్న వడ్లు కాంట పెట్టకపోవడంతో పాటు, రైతులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. గన్ని బ్యాగ్స్ అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రింబవళ్లు రైతులు పడి కాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల కల్లూరి రామచంద్రారెడ్డి,నరేందర్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ పరమేష్ యాదవ్, నాయకులు సీత రాజు యాదవ్, మోతిరామ్, నాయకులు భూక్యా రవీందర్, రాజేష్ నాయక్, గిద్దె కరుణాకర్,కనకరాజు యాదవ్ పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిక్షణ తరగతులకు విశేష స్పందన




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు సూర్యాపేట ఉచిత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీవాసవి సేవా సమితి సహకారంతో జిల్లా కేంద్రంలోని బ్రహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ కేంద్రానికి విశేష స్పందన లభిస్తోంది. ఏప్రిల్ 26న ప్రారంభమై ఈనెల 10వ తేదీతో ముగుస్తుందని, గురువారంతో 5వ రోజు శిక్షణ తరగతులను సుమారు 100 మంది విద్యార్థులు హాజరై ఉచిత యోగా శిక్షణలో ఆరోగ్యపరమైన మేళకువలు నేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా యోగా గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ఏడు గంటల నుండి 8 గంటల వరకు ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత శిక్షణ తరగతులకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు యోగా గురువు చాడా పాపిరెడ్డి, తో పాటు సహాయకులుగా ట్రైనర్స్ సుదర్శన్‌రెడ్డి, దివ్య, నాగరాజు, అజయ్ లు విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, దేవరశెట్టి నాగరాజు, సోమ ప్రవీణ్‌కుమార్ లు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** ఇండ్లులేని ప్రతినిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమ, అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాజునాయక్ తండాలో మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డితో కలిసి భూక్య చిట్టి శ్రీరాములు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నునావత్ పాండునాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద పాండునాయక్, చింతమళ్ల రమేష్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

## చండూరు ప్రింట్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల ప్రింట్ మీడియా కమిటీ సమావేశం గురువారం చండూ రు మండల కేంద్రంలో జర్నలిస్టు బోయపల్లి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రింట్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌవర అధ్యక్షుడుగా వంగూరి నగేష్ యాదవ్ , అధ్యక్షుడుగా గంట శ్రీనివాసులు , ఉపాధ్యక్షుడుగా సంగెపు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా కరికుప్పల సురేష్ , కోషాధికారిగా నాగిళ్ల శంకర్‌తో పాటు మరో 9మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బొల్లం పరమేష్ , కర్నాటి వెంకటేశం , బోయపల్లి రమేష్ , సంగెపు మల్లేశం , జక్కలి నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## గౌరవ పురస్కారం అందుకున్న సామాజిక వేత్త హన్యానాయక్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణానికి చెందిన సోషల్ వర్కర్, ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ గౌరవ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్‌లో డాక్టరేట్ పురస్కారంతో పాటు బిషప్‌గా పదోన్నతి లభించడం ఏసు ఆశీర్వాదమేనన్నారు. బైబిల్ సమాచారాన్ని అధికారికంగా విస్తరింపచేయడం, క్రైస్తవ పద్దతి, ఆచారాలకు అనుగుణంగా వివాహాలు జరిపించే బాధ్యతలను తనకు అప్పగించిన పెంతకోస్తు సంస్థకు, ఫెలోషిప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా డాక్టరేట్ పురస్కారం, బిషప్ బాధ్యతలు పొందిన హన్యానాయక్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, జనార్ధన్, డేవిడ్, కోటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూలీలు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఎండ తీవ్రతకు ఉపాధి హామీకూలీలు జాగ్రత్తలు పాటించాలని ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, సర్పంచ్ బాణోతు మంగమ్మ లు అన్నారు. గురువారం నేరేడుచర్ల మండల పులగంబండతండాలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో కలిసి మాట్లాడారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలు త్వరగా పనులు ముగించుకోవాలని కోరారు. కూలీల కోసం టెంట్లు వేయించి, చల్లటి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నాగరాజు, ఏపీవో శేఖర్, పంచాయతీ కార్యదర్శి అరుణశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

## మే డే ను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చండూరుః** నేడు చండూరు మండల కేంద్రంలో జరగే మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ శ్రేణులకు , కార్మికులకు సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. నేడు ఉదయం 9 గంటలకు గుండ్రపల్లి చౌరస్తా అమరజీవి కామ్రేడ్ మందడి నర్సింహ్మా రెడ్డి స్మారక స్థూపం వద్ద జరిగే మేడే ఉత్సవాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిధిగా పాల్గొననున్నట్లు తెలిపారు. ఏఐటియుసి , పార్టీ శ్రేణులు ,అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.

## రైతుల పొలాల బాటల అభివృద్ధికి శ్రీకారం



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం పైపులైన్ పనుల ద్వారా లభ్యమవుతున్న మట్టిని సద్వినియోగం చేస్తూ, రైతుల పొలాలకు వెళ్లే బాటాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి తెలిపారు. చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి సహకారంతో కొత్తపాల్లు రోడ్డుకు మట్టిని తరలించి బాటలు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, జంగాల పుల్లయ్య, షేక్ మైబెల్లి, షేక్ అబ్దుల్, కందుల ముక్కంటి రెడ్డి, మక్బూల్, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు ప్రజలు సద్వినియోగం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూషఫ్ అన్నారు. గురువారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మలక్‌పేట యశోధ ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రజలకు ఉచితంగా గుండె, మూత్రపిండాలు, ఎముకల వ్యాధులు, డయాబెటిస్ట్, స్త్రీల ఆరోగ్యానికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సుమారు 300 మందికి 4వేల విలువగల ఈసిజి, 2డి, ఈకో, కోలెస్ట్రాల్, క్యాల్షియం తదితర విలువైన పరీక్షలు ఉచితంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,లయన్స్‌క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని పస్నూర్ గ్రామంలో గురువారం చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కాశి మల్ల గోవర్ధన్,చల్లవానికుంట సర్పంచ్ చందు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోవర్ధన్ మాట్లాడుతూ మట్టి కుండలోని నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, సహజంగా చల్లబడిన ఈ నీరు అలసటను త్వరగా తగ్గిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దండిగా ఆంజనేయులు,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కార్యదర్శి,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ పిచ్చమ్మ సేవలు మరువలేని

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుదీర్ఘకాలం సేవలందించిన రికార్డ్ అసిస్టెంట్ పగిడిమర్రి పిచ్చమ్మ గురువారం పదవీ విరమణ చేశారు.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ పిచ్చమ్మ గడచిన 25 ఏళ్లుగా కళాశాలలో స్వీపర్‌గా తన విధులను అత్యంత క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహించారని అన్నారు. ఆమె పనితీరును గుర్తించిన ప్రభుత్వం ఇటీవల ఆమెకు రికార్డ్ అసిస్టెంట్‌గాపదోన్నతి కల్పించిందని తెలిపారు. ఒక సాధారణ ఉద్యోగిగా ప్రస్థానాన్ని ప్రారంభించి,అంచెలంచెలుగా ఎదుగుతూ రికార్డ్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ చేయడం



పట్ల కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.కళాశాలలో జరిగిన విడ్కోలు సభలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పరంగి రవికుమార్,డాక్టర్ అంతటి శ్రీనివాసులు,కళాశాల పరీక్షల నియంత్రణాధికారి మునిస్వామి,బత్తిని నాగరాజు,వెల్దండి శ్రీధర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం...మద్యపానానికి దూరంగా ఉందాం



**ప్రజాపక్షం/నాంపల్లి :** గ్రామంలో మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండటంతో స్థానిక యువకులు మద్యానికి బానిసలవుతున్నారని మంటిపల్లి మణిమాల శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ అధ్యక్షతన సాధారణ గ్రామసభ నిర్వహించారు.గ్రామంలోని బెల్టు షాపులు,నాటుసారా దుకాణాలను నిర్మూలించాలని అందరి సమక్షంలో తీర్మానించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పలువురు రోగాలు, ప్రమాదాల బారిన పడుతున్నారని వెల్లడించారు. నాటుసారా,మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మండిపడ్డారు.గ్రామంలో ఇకపై ఎవరైనా మద్యం,నాటుసారా అమ్మితే రూ.25 వేల జరిమానా విధిస్తామని,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జల యాదగిరిరెడ్డి,వార్డు సభ్యులు గొడ్డేటి ఈదమ్మ,గొడ్డేటి ముత్యాలు,చెన్నోజు గోవిందమ్మ, కనకటి శేఖర్,పల్లెటి వినోద్,కార్యదర్శి శంకర్, గ్రామ సంబంధిత అధికారులు,సిబ్బంది, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోనేటల్ ఓబెరియన్ సిస్టుకు విజయవంతమైన చికిత్స




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఇటీవల సూర్యాపేట జిల్లాకు చెందిన గర్భావతి మహిళకు 35 వారాల మూడు రోజుల గర్భకాలంలో జన్మించిన 2.97 కిలోల బరువున్న ఒక ప్రీ టర్మ్ ఆడ శిశువుకు మలకపేట యశోద సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో విజయవంతంగా అత్యాధునిక శస్త్ర చికిత్సతో అరుదైన నియోనేటల్ ఒబెరియన్ సిస్టుకు విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు మలకపేట యశోద ఆసుపత్రి వైద్యులు, కన్సల్టెంట్, పిడియాట్రిక్ డాక్టర్ విక్రమ్ దంతూరి, కన్సల్టెంట్ నియోనే టాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ బాబు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గర్భాధారణ సమయంలో ఎడమ ఓవరిలో సుమారు 6 సెంటీమీటర్ల పరిమాణంలో సిస్ట్ ఉన్నట్లు గుర్తించామని నవజాత శిశువు జననం తర్వాత పరీక్షల్లో ఇది నిర్ధారించబడిందని శిశువుకు యూవో లెమిక్ హైపోనాట్రిమియా ఉందని తెలిపారు. అనంతరం శిశువుకు లాపరొటమీతో పాటు ఒవేరియన్ సిస్టుకు మార్సు పియలైజేషన్ చికిత్స నిర్వహించామని పేర్కొన్నారు. మలకపేట యశోద ఆసుపత్రి డైరెక్టర్ గోరుగంటి పవన్, యూనిట్ హెచ్ కె. శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో నియోనేటల్ పిడియాట్రిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామని భవిష్యత్తులో ఇలాంటి క్లిష్ట కేసులకు ఉత్తమ వైద్యం అందించడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మలకపేట యశోధ ఆసుపత్రి సిబ్బంది ఏ. వాసుకిరణ్ రెడ్డి, వినయ్ కుమార్, రత్నాకర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/డిండి;** యువతి, యువకులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని విద్యలో రాణించి సమాజంలో గౌరవంగా ఉండాలని డిండి ఎస్ఐ సిహెచ్. బాలకృష్ణ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికలకు అవగాహన కల్పించడం కొరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ కిషోర బాలికలు ఎదిగే వయస్సులో అనారోగ్యానికి గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య, ఐసిడిఎస్ అంజలి, డా. ఇక్బాల్, సిసి మల్లేష్, ఏఎన్ఎం అన్నమ్మ, అంగన్వాడీ టీచర్లు ఫాతిమా, స్వర్ణలత, భాగ్యమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మిల్లులకు తరలించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** కాంటాలు వేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి సూచించారు.గురువారం మండలంలోని గోరింకలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈసందర్భంగా రైతులతో మాట్లాడారు వాతావరణం అనుకూలించే పరిస్థితులు లేకుండా ఉన్నాయని కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కాంటాలు వేసి తరలించాలని కోరారు. గ్రామ సర్పంచ్ నర్సింగ్ ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం,జిల్లా నాయకులు చెట్టుపల్లి భాస్కర్,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొండల్ పాల్గొన్నారు.





## అంటరానితనం అమానవీయ వివక్ష

**ప్రజాపక్షం/చింతలపాలెం :** అంటరానితనం అనేది కులవ్యవస్థ ఆధారంగా కొన్ని వర్గాలపై చూపే అమానవీయ వివక్ష అని తహాశీల్దార్ రామకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పోలనెడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో పౌరహక్కుల పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపసర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధించబడిందన్నారు. దీన్ని పాటించకపోవడం చట్టరిత్యా నేరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1955, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టం 1989 వంటి చట్టాలు దీనిని అరికట్టడంలో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిత కుమారి, మాజీ సర్పంచ్ మల్లెల నాగిరెడ్డి, ఆశా వర్కర్లు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. గురువారం మండలంలోని ద్వారకుంట గ్రామంలో తహాశీల్దార్ ఆఫీస్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, గౌరవం, వివక్షకు వ్యతిరేకంగా ఉన్న హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి 1989 యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఎవరికైనా అన్యాయం జరిగితే చట్టపరంగా ఎలా చర్యలు తీసుకోవాలో వివరించారు. గ్రామంలో కుల వివక్షకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నారా అలాంటి ఏవైనా ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ లక్ష్మి నారాయణ, జిపిఓ జబ్బార్, ఎస్‌సి వెల్ఫేర్ అధికారులు సైదులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని దొండపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీగంగమ్మ తల్లి అమ్మవారి ఆలయ పదవ వార్షికోత్సవాన్ని ఆలయ చైర్మన్ మార్తాల సత్యం, వైస్ చైర్మన్ జనగ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు పాల్గొని జలబిందెలతో గ్రామంలో మేళ, తాళాలతో, కోలాట బృందంతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి జలబిందెలను సమర్పించారు. కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నకేసి వెంకయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస రెడ్డి, వీరబాబు, దేవాలయ కమిటి సభ్యులు, దాతలు జగన్మోహన్ రెడ్డి, పోటు చిన్న సైదులు, దొంగల వీరబాబు పాల్గొన్నారు.

## యూనిఫామ్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు యూనిఫామ్‌లను అధికారికంగా పంపిణీ చేశారు. బుధవారం కోదాడ ప్రాజెక్ట్ కార్యాలయ సిడిపిఓ పారిజాత ఆధ్వర్యంలో యూనిఫామ్‌లను అందజేశారు. పిల్లల శ్రేయస్సు, విద్యా ప్రోత్సాహం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ యూనిఫామ్‌ల పంపిణీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సెక్టార్ సూపర్‌వైజర్లు సరిత, వాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సర్పంచ్ అభినందనలు

**ప్రజాపక్షం/గుండాల;** బుధవారం వెలువడిన పది ఫలితాల్లో గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన తరుణంలో గురువారం గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అవసరమైతే గ్రామ పంచాయతీ నుండి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కృషి, పట్టుదల, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో ఈ విజయం సాధ్యమయిందని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌ఒగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శోభన్‌బాబు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ఎస్‌హెచ్‌వోగా గురువారం ఎస్ఐ శోభన్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల రక్షణ తన ప్రధాన లక్ష్యం అని అన్నారు. నేరాలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలు వారి సమస్యలను పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని, ప్రజల సహకారంతో నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## సైబర్ క్రైమ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/డిండి;** యువతి, యువకులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని విద్యలో రాణించి సమాజంలో గౌరవంగా ఉండాలని డిండి ఎస్ఐ సిహెచ్. బాలకృష్ణ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికలకు అవగాహన కల్పించడం కొరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ కిషోర బాలికలు ఎదిగే వయస్సులో అనారోగ్యానికి గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య, ఐసిడిఎస్ అంజలి, డా. ఇక్బాల్, సిసి మల్లేష్, ఏఎన్ఎం అన్నమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఫాతిమా, స్వర్ణలత, భాగ్యమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన ధాన్యం కొనుగోళ్ళు

**ప్రజాపక్షం/చివ్వెంల :** ధాన్యం కొనుగోళ్ళు నత్తనడకన సాగుతుండడంతో రైతులు అకాల వర్షాలు ఎక్కడ వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కిలోమీటర్ల మేర ధాన్యపురాశులు ఉన్నాయి. వర్షాలు వస్తే ధాన్యం కుప్పలపై కప్పడానికి టార్పాలిన్లు కూడా సరిపడా తమకు ఇవ్వడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాల కష్టపడి పండించిన ధాన్యం రోడ్డుపై పోసి కొనుగోలు కోసం ఎదురుచూపులు చూడవల్సిన పరిస్థితి ఉంది. ఈ పెరిగిన ఎండలకు ధాన్యం తూరిపోయినవి ఒక్క వర్షం వొచ్చిందంటే ధాన్యం మొత్తం తడిస్తే దేనికి పనికిరాకుండా ఆగం అవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలని రైతులు కోరుతున్నారు.

## హజ్-2026 యాత్రికులపై అదనపు భారం ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హజ్2026 యాత్రకు వెళ్లే యాత్రికులపై అదనపు విమాన ఛార్జీల పేరుతో రూ.10,000 డిపాజిట్ చేయాలని జారీ చేసిన సర్క్యులర్‌పై అసంతృప్తి వ్యక్తమవుతోంది. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా సీఈఓ షనవాస్ సి ఐఏఎస్ జారీ చేసిన ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా యునాని తిబ్బీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు డాక్టర్ ఏఏ ఖాన్ కోరుతున్నారు.జాయింట్ సెక్రటరీ (హజ్), మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ కి లేఖ రాశారు.సర్క్యులర్‌కు ప్రకారం,15 మే 2026 నాటికి ప్రతి యాత్రికుడు రూ.10,000 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.ఈ నిర్ణయాన్ని ఆకస్మికంగా తీసుకోవడం వల్ల ఇప్పటికే ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకున్న యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.ముందుగా ప్రకటించిన ఖర్చులకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకున్న వారికి ఇది అదనపు భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంధన ధరల పెరుగుదల వంటి కారణాలు ఉన్నప్పటికీ,మొత్తం భారాన్ని యాత్రికులపై మోపడం సరైన విధానం కాదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా సామాన్య వర్గాలకు చెందిన యాత్రికులు ఈ నిర్ణయంతో మరింత ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు.ఈ నేపథ్యంలో హజ్ యాత్రికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూ.10వేలు ఛార్జీల వసూలు నిర్ణయాన్ని పునఃపరిశీలించి సంబంధిత సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పప్పుధాన్యాలు,ఆయిల్‌పామ్ సాగుతోనే మేలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంట మార్పిడి చేపట్టినప్పుడే రైతులకు ఆశించిన లాభాలు వస్తాయని ప్రొఫసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ బాబు అన్నారు. గురువారం నకిరేకల్ మండలం చందుపట్ల రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు మార్కెట్‌లో పప్పుధాన్యాలు,నూనెగింజలకు గిరాకీ పెరిగిందని, వరికి బదులుగా రైతులు పప్పుధాన్యాలు,ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.విచక్షణారహితంగా ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి పెరగడంతో పాటు భూసారం దెబ్బతింటుందని, సమతుల్య ఎరువుల వినియోగం, సాగునీటి ఆదా,సేంద్రియ పద్ధతులు పాటించాలని సూచించారు. కూరగాయల సాగులో మేలైన మెలకువలతో నాణ్యమైన దిగుబడులు సాధించాలని కోరారు.సహాయ వ్యవసాయ సంచాలకులు మొహమ్మద్ జానీమియా,ఉద్యానవన అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని నివేదికల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి,శాస్త్రవేత్త సాయి ప్రియ,ఉపసర్పంచ్ వర్సు మంజుల శ్రీను,ఏఈవోలు లింగయ్య, హిదాయతుల్లా,మోపిన్,హెచ్ఈవో గోరఖ్‌నాథ్, రైతులు మలిగిరెడ్డి రంగారెడ్డి,సోమేశ్వర్,లక్ష్మమ్మ, నాగయ్య,సైదులు,మట్టపల్లి నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు చెమటను రాజకీయాలకు వాడొద్దు



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో పిఏసిఎస్ఐకెపి వ్యవసాయ మార్కెట్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా నాయకుడు పూస బాలకిషన్ ఘాటుగా స్పందించారు.రైతు చెమటను ఓట్ల రాజకీయాలకు వాడుకోవడం తగదని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఐకెపి, పిఏసిఎస్ మార్కెట్లు సక్రమంగా నడుస్తున్నాయని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు.ఏవైనా అనుమానాలు ఉంటే స్వయంగా వచ్చి పరిశీలించాలని,వాస్తవాలు తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. బీఆర్ఎస్ నాయకులు తమ ప్రైవేట్ భూముల్లో వడ్లు పోసుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. 'ఉచితంగా స్థలం ఇచ్చారు అన్న వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఇకపై ఇంద్రపాలనగరం ఐకెపి పిఏసిఎస్ మార్కెట్ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

## అక్రమ దత్తత చట్టరీత్యా నేరం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని, అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని, ఒకవేళ ఎవరైనా తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని మహిళా,శిశు,దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి ఎం.వి.కృష్ణవేణి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి పథకం కింద భాగంగా బుధవారం ఆసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలల భవన్ కార్యాలయంలో'చట్టబద్ధ దత్తత,సంరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ చింత కృష్ణ మాట్లాడుతూ దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టబద్ధంగా దత్తత ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.దత్తత తీసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు అడాప్షన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలను వారి వయసుకు తగిన విధంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.దత్తతకు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లు, బంధువులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమంగా పిల్లలను తీసుకోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిసిపిఓ గణేష్, బాలల సంక్షేమ సమితి సభ్యులు ఈద శైలజ, వెంకన్న,మందుల వెంకట నరసింహ,సీపీవో నర్సింగ్ రావు,సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది,చైల్డ్ లైన్ సీడబ్ల్యూసీ సిబ్బంది,బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రం సందర్శన

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. రోజుల తరబడి కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు కుప్పలను ఆయన పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. పంట పండించడం కంటే, పండించిన పంటను మార్కెట్లో అమ్మడం పెద్ద సవాలుగా మారింది అని రైతులు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి విషయంలో రాజకీయం చేస్తోందని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరిగినా, రైతులకు నష్టం కలిగించే చర్యలు తీసుకున్నా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యలో మెరిసిన నీర్నెముల ఆడబిడ్డ



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి ఆ ఇంటి వెలుగు అన్న పెద్దల మాటను అక్షరాలా నిజం చేసింది ఆ యువతి. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల దివ్య, వైద్య విద్యలో అద్భుత ప్రతిభకనబరిచి ఎంబిబిఎస్ పట్ట అందుకుంది. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ సైన్సెస్ కాన్వొకేషన్ లో విసి డాక్టర్ కే రమేష్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ విమల థామస్ ల చేతుల మీదుగా ఆమె ఎంబీబీఎస్ పట్టాను అందుకున్నారు. పీ జీ పూర్తి చేసి,సామాన్యులకు వైద్యం అందిస్తాను. అదే తల్లిదండ్రుల, మా మామయ్యల ఆశయం. డాక్టర్ ముత్యాల దివ్య అన్నారు.ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ముత్యాల దివ్య ని అభినందించారు. వైద్య విద్య పూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## వరిధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ధాన్యం కోనుగోల్లు వేగవంతం చేయాలని, కళ్ళాలలో వరి దాన్యం కుప్పులు పోసి రైతులు లారీల కోసం ఎదురు చూస్తూ పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే నాథుడే లేరని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలో వంగపల్లి పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్లు సగానికి పైగా కొన్నా మని ప్రగల్బాలు పలుకుతూ తెలంగాణ రైతాంగానే పూర్తిగా మోసం చేయడం తప్ప మరొకటి లేదని అన్నారు. మండలంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఒకటి రెండు లారీలు వడ్లు కొనుగోలు చేశారే తప్ప లారీలు రాక వడ్లు అన్ని అలాగే ఉండడంతో ఇక్కడ రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, పీసరి తిరుమల్ రెడ్డి, చిర్ర రవీందర్, అనంతుల పాండు రంగా రెడ్డి, పాశం కృష్ణా రెడ్డి, గాజుల బాలరాజ్, మల్ల అశోక్, సీస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కుప్పలు తెప్పలుగా ధాన్యం నిలువలు

**లారీలు రావు, వడ్లు కొనుగోలు చేయరు.....**

**దీన స్థితిలో రైతులు....**

**కంటతడి పెడుతున్న అన్నదాతలు, తడిసి ముద్దవుతున్న ధాన్యం కుప్పలు**



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా పోసి లారీలు రాక దాన్యం కొను గోలు చేయక పోవడంతో రైతులు రేయింబవల్లు పడిగా పులు కాయాల్సిన దుస్థితి నెలకొన్నదని రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. గతంలో భారదాన్ రాక హమా లీల కొరతతో కొనుగోలు నిలిచిపోగా ఈ సంవత్సరం హమా లీలు ఉన్నప్పటికీ లారీలు రాకపోవడంతో ఎక్కడి దాన్యం అక్కడ నిలిచి పోయినాయి. ఎంతో అట్ట హాసంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ కాంటాలు వేయడంలో అధికారులు ప్రజా ప్రతినిధులు విఫల మవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మోట కొండూరు మండలంలో ఐకెపి ద్వారా 10 గ్రామా లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు గడిచి నప్పటికీ 30 లారీలు మాత్రమే ఎగుమతి అయి నట్లు, లారీలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నప్పటికి అధికా రులు నిస్సహాస్థితిలో ఉన్నట్లు ఏమి చేయలెక చేతులెత్తేసే పరిస్థితి కన్పిస్తుం దని రైతులు ఆరోపిస్తున్నారు. పి ఎ సి ఎస్ ఆలేరు, వంగ పల్లి, ఆత్మకూరు ఎం పరిదిలో మరో పది గ్రామా లలో కోనుగోల్లు కూడ నత్తనడక నడు స్తుంది. కొను గోలు కేంద్రాలలో తార్పాలిన్ పట్టాలు సరిగా అందక, ప్యాడి క్లీనర్లు అందు బాటులో లేక కొను గోలు కేంద్రా లలో రైతులకు మంచి నీరు లాంటి సౌకర్యాలు లేకపో వడంతో అనేక అవస్థలు పడుతు న్నట్లు రైతుల ఆరోపి స్తున్నారు. వరిధాన్యం కొనుగోల్లు ప్రారంభానికి ముం దే విద్యుత్ సదుపాయాలు తార్పాలిన్ పట్టాలు, ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు పర్యవే క్షణ కొరవడంతో అసౌక ర్యాలకు గురవు తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైన జిల్లా ఉన్నతాదికా రులు స్పందించి లారీలను అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలకు పంపించి అధిక మొత్తంలో కొనుగోల్లు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## ఉత్తమ ఫలితాలతో గ్రామానికి కీర్తి

**ప్రజాపక్షం/రామన్నపేట :** పదో తరగతి ఫలి తాల్లో రామన్నపేట మండలంలోని భోగారం గ్రామానికి చెందిన రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేష్ కుమారుడు సద్గురు యాదవ్‌కు 532/600 మార్కులు సాధించి గ్రామానికి కీర్తి తెచ్చినందుకు బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికు మార్ గౌడ్ అభినందించారు. విద్యార్థి నివాసా నికి నేరుగా వెళ్లిన సర్పంచ్, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకుంటూ విద్యార్థికి శాలువా కప్పి, మిఠాయిలు తిని పించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో బోగారం ఉపసర్పంచ్ బైకానీ ఉమా మహేష్ యాదవ్, ఒకటో వార్డు మెంబర్ గోగు ప్రమీల రమేష్ యాదవ్, ఐదో వార్డ్ మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పిఎసిఎస్ చైర్మన్ పదవిని పొడిగిం చిన సందర్భంగా ప్రభుత్వ విప్ నకిరేకల్ శాస నసభ్యులు వేముల వేరేశంను మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతి నిధి మేడి రవిచంద్ర, మాజీ సర్పంచ్ గుత్తా నర సింహారెడ్డి పాల్గొన్నారు.



## ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు రెమిడియల్ తరగతులు

**కలెక్టర్ చంద్రశేఖర్**

**1982 మంది విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు**



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇంటర్మీడియట్ ఫెయిలైన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు రెమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణకు తెలిపారు.గురువారం హైదరాబాద్ నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణ అన్ని జిల్లాల కలె క్టర్లు, విద్యా, ఇంటర్ విద్యా శాఖ అధికారులతో ఇంటర్,పదో తరగతి ఫలితాలు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నల్లగొండ జిల్లాలో 15 ఇంటర్ కళాశాలలు ఉన్నాయని,మొదటి, రెండో సంవత్సరాల పరీక్షలు రాసిన వారిలో 1982 మంది ఫయిలయ్యారని కలెక్టర్ వివరించారు.వారికి ఏప్రిల్ 18 నుంచే హాఫ్‌లైన్‌లో రెమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నా మని, సప్లిమెంటరీలో ఉత్తీర్ణులయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అంతకుముందు ప్రిన్సిపల్ సెక్రటరీ పాఠశాల టాయిలెట్లు, చిన్న మరమ్మతులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షించారు.సమావేశంలో స్థానిక సంస్థల ఇన్ చార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి దశ్రు నాయక్,ఈడబ్ల్యూ ఐడీసీ ఎస్ఈ బలప్రసాద్,డీఈవో భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మతంలోకి మారిన వారి ఎస్సి హోదా రద్దు చేయాలి




**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** క్రిస్టి యన్ మతంలోకి మారిన వారు ఎస్సి హోదాను దుర్వినియోగం చేస్తున్నా రని, వెంటనే ఆహోదాను రద్దు చేయా లని బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షుడు అంకూరి నర్సింహా డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సుప్రీంకోర్టు తీర్పులు,రాజ్యాంగ నిబంధనల అమలు కోరుతూ వినతిపత్రం సమర్పిం చారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341,1950 ప్రకారం ఎస్సి హోదా హిందూ,సిక్కు, బౌద్ధ మతస్తులకు మాత్రమే పరిమితమని తెలిపారు.జిల్లాలో కొందరు క్రిస్టియన్ మతంలోకి మారిన ప్పటికీ ఎస్సి హోదాను కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రయోజ నాలు పొందుతున్నారని,ఇది చట్ట విరుద్ధమని, అర్హులైన లబ్ధిదారులకు అన్యాయమని పేర్కొన్నారు.ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా ఎస్సి సర్టిఫికెట్లు పొందిన కన్వర్టెడ్ క్రిస్టియన్లపై సమగ్ర విచారణ జరిపించాలని,మత మార్పిడి తర్వాత తప్పుడు ధ్రువపత్రాలపై చట్టపరమైన చర్యలు చేప ట్టాలని, భవిష్యత్తులో దుర్వినియోగం జరగకుండా తహసీ ల్దార్లు,రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వా లని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మోర్చా నాయకులు ఏలూరి శ్యామ్,చిన్నింటి జానీ,కందుకూరు సుధాకర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## వైన్‌షాపులో దొంగతనం

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని సునిత వైన్‌షాపు వెనుక భాగం నుండి గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి ప్రవేశించి షాపు పైకప్పు రేకులను మిషన్ సాయంతో కట్ చేసి చోరీకి పాల్పడిన సంఘటన చోటుచేసు కుంది. గురువారం ఉదయం ఎప్పటిలాగే షాపును తెరిచేందుకు అందులో పనిచేస్తున్న వర్కర్లు తెరిచి చూడగా దొంగతనం జరిగి నట్లు తెలిసింది. ఈ విషయాన్ని వెంటనే మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కు మార్‌కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి, సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలను సేకరించారు. భాష్యం ఉదయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదులో సుమారు పదివేల రూపాయల నగదు, 40వేల రూపాయల విలువ చేసే మందును ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొ న్నారు. ఈ మేరకు మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇదే వైన్ షాపులో దొంగతనం జరిగింది.

## విద్యార్థులను సన్మానించిన సర్పంచ్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** తాజ్ పూర్ గ్రామానికి చెందిన ఆనంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మన గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ గురువారం శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. స్కూల్ మొదటి ర్యాంకు (మం డల 4వ ర్యాంకు) సాధించిన విద్యార్థిని రాచకొండ లహరిని ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్య దర్శి బి.నరేందర్, ఆనంతారం జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యా యులు రంగరాజన్, వార్డు సభ్యులు మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, వరిగంటి మానస నాగరాజు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షలు అందజేత



**ప్రజాపక్షం/మునుగోడు:** పట్ట ణానికి చెందిన రాచమళ్ల సత్య నారాయణ కుమారుడు రాచ మళ్ల మోక్షిత్(5)మల్టీ ఆర్గాన్ డిసీజ్‌తో బాధపడుతూ ఎల్‌బీ నగర్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.గురు వారం హైదరాబాద్‌లో సత్య నారాయణ దంపతులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గో పాల్ రెడ్డిని కలిసి బాలుడి పరిస్థితిని వివరించారు.వెంటనే స్పందిం చిన ఎమ్మెల్యే రెయిన్‌బో ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.బాలుడి చికిత్స కోసం రూ.2.50 లక్షలు తక్షణ ఆర్థిక సహాయం అందించి కుటుం బానికి భరోసా ఇచ్చారు.

## ఎన్.రామచందర్‌రావుకు సన్మానం



**ప్రజాపక్షం/భువనగిరి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు గురువారం మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ధాన్యం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్ తన సొంత గ్రామానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు.